## కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

కృష్ణ, నవంబర్ 7 : పార్టీ విజయం కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి కార్యకర్తలకు సూచించారు. మంగళవారం ఆయన మండలంలోని చేగుంట వేదమూర్తి క్షీరలింగస్వామిని దర్శించి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం గ్రామ ముఖ్యకార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టోను గడప గడపకు వివరించి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించే కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ముఖ్యనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీ

కృష్ణ, నవంబర్ 7 : మండలంలోని గుడెబల్లూర్ బార్డర్ చెక్‌పోస్ట్, చేగుంట బార్డర్ వద్ద మంగళవారం పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై విజయ్‌భాస్కర్ ఆధ్వర్యంలో ప్రతి వాహనాన్ని క్షుణంగా తనిఖీ చేశారు. అదేవిధంగా కృష్ణ బార్డర్ చెక్‌పోస్టు వద్ద స్టాటిస్టిక్స్ సర్వైలైన్స్ టీం (ఎస్‌ఎస్‌టీ) ఎక్సైజ్ అధికారులతో కలిసి వాహనాలను తనిఖీ చేశారు.

## పాఠశాలల ఆకస్మిక తనిఖీ



విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న డీఆర్పీలు

నర్వ, నవంబర్ 7: మండలంలోని పాతర్‌చేడ్, నర్వ ప్రాథమిక పాఠశాలలను మంగళవారం డీఆర్పీలు శ్రీకాంత్, నరేందర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్, 2.0 అమలు, విద్యార్థుల వర్క్ పుస్తకాలను పరిశీలించారు. అదే విధంగా విద్యార్థుల్లో భాషా, గణిత సామర్థ్యాలను పరీక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల కనీస అభ్యసన సామర్థ్యాల నుంచి తరగతి వారి అభ్యాసన సామర్థ్యాల కోసం ఎఫ్ఎల్ఎన్ 2.0 ఉందని దాన్ని తరగతి గదిలో తప్పక టీఎల్ఎం సహాయంతో అమలు చేయాలని సూచించారు. 6 నుంచి 14 ఏండ్ల లోపు బడిఈడు పిల్లలను పత్తి పొలాల్లో, ఇతరత్ర పనుల్లో పెట్టుకున్నట్లయితే యజమాని బాధ్యుడవుతాడని, తల్లిదండ్రులు బడిఈడు పిల్లలను బడికి పంపించాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్, మల్లేశ్, ఉపాధ్యాయులు రాజేశ్, హరిశంకర్, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయం

- ఎమ్మెల్యే చిట్టెంను భారీ మెజార్టీతో గెలిపించాలి
- మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్

ఆత్మకూర్‌లో ఇంటింటి ప్రచారం



ఆత్మకూర్‌లో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీదేవి

ఆత్మకూరు, నవంబర్ 7: అన్నివర్గాల అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ అజెండా అని మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్ అన్నారు. మంగళవారం ఆమె స్థానిక నాయకులతో కలిసి పట్టణంలోని వివిధ వార్డుల్లో ఆమె విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. సీఎం కేసీఆర్ ఎన్నికల మ్యానిఫెస్టోకు తట్టు కోలేక కాంగ్రెస్సోలు వారెంటీలేని గ్యారెంటీలు ప్రకటిస్తున్నారన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ కష్టాలు కొని తెచ్చుకున్నట్లేనని అన్నారు. ముఖ్య మంత్రి కేసీఆర్ ఈ దఫా ఆత్మకూరు ప్రజల చిర కాల ఆకాంక్షపై హామీ నిచ్చారన్నారు. ఈ ఏడాది చివరి కల్లా ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ కావడం ఖాయమన్నారు. కారుగుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం

అమరచింత, నవంబర్ 7: మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డికి మద్దతుగా మంగళవారం విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే చిట్టెంను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. మున్సిపాలిటీలోని వివిధ వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్, పట్టణ అధ్యక్షుడు నర్సింహులుగౌడ్, మండలంలోని ఈర్లదిన్నె, చింతరెడ్డిపల్లి, మిట్టనందిమల్ల, నాగల్‌కడ్మూర్ గ్రామాల్లో రైతు బంధు మండల అధ్యక్షుడు చుక్కఅశిరెడ్డి, మాజీ ఎంపీటీసీ చింతల శ్రీనివాసులుగౌడ్, మస్తీపూర్, సింగంపేట గ్రామాల్లో వైస్ ఎంపీపీ బాల్‌రెడ్డి, బీఆర్ఎస్వీ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు నరేశ్‌రెడ్డి ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

### ఊట్కూర్‌లో...

ఊట్కూర్, నవంబర్ 7: అభివృద్ధి, సంక్షేమ పథకాలను కొత్త పుంతలు తొక్కించిన సీఎం కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్మారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న స్వరాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చడానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని చెప్పారు. వ్యవసాయ రంగంలోనే కాదు అన్ని రంగాల్లో తెలంగాణ నేడు అగ్రగామిగా ఆవిర్భవించిందని అన్నారు. సోమవారం మక్తల్ పట్టణంలో నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసిన మండల ప్రజలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని మరోమారు భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.



అమరచింతలో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, బీఆర్ఎస్ నాయకులు

### ప్రత్యేక పూజలు

మక్తల్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందాలని కోరుతూ తిప్రాస్‌పల్లి బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కావలి సురేశ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు మంగళవారం నవాబ్‌పేట మండలంలోని ఫతేపూర్ మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

### భారీ మెజార్టీతో గెలిపించాలి

నర్వ, నవంబర్ 7: కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ జయరాములు శెట్టి, వైస్ ఎంపీపీ వీణావతి, సింగిల్‌విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీజ్యోతి కిరణ్ ప్రకాశ్ రెడ్డి, విండో ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ కోరారు. మంగళవారం మండలంలోని కల్వాల, రాయికోడ్, పెద్దకడ్మూర్, నర్వ గ్రామాల్లో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో అనేక సంక్షేమ పథకాలు అమలయ్యాయని గుర్తు చేశారు. నియోజక వర్గం లోఎమ్మెల్యే చిట్టెం రాంమ్మోహన్‌రెడ్డి అనేక అభివృద్ధి పనులు చేపట్టారని కారు గుర్తుకు ఓటు వేసి ఆయనను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు మహేశ్వరమ్మ, శ్రీనివాసులు ఎంపీటీసీలు రాధ వెంకటన్న, నాయకులు దండు అయ్యన్న, శేఖర్‌గౌడ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## హత్యాయత్నానికి గురైన సీఐ మృతి

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, నవంబర్7: మహబూబ్‌నగర్ సెంట్రల్ క్రైమ్ సీఐ ఇఫ్తికార్ అహ్మద్ (44) హత్యాయత్నానికి గురై వారం రోజుల పాటు హైదరాబాద్‌లోని ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు రూరల్ పోలీసు స్టేషన్ సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ నెల 2వ తేదిన ఉదయం సీఐపై కర్రలతో దాడి చేసి, మర్మాంగాన్ని కత్తితో కోసివేయడంతో పోలీసులు పట్టణంలోని ఎస్వీఎస్ దవాఖానకు తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మధ్యాహ్నం మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ మేరకు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవపంచనామా అనంతరం మృతదేహాన్ని సీఐ కుటుంబ సభ్యులకు అందజేయనున్నట్లు ఎస్సై తెలిపారు.

## ట్రాక్టర్‌ను ఢీకొన్న లారీ, వ్యక్తికి గాయాలు

మూసాపేట(అడ్డాకుల), నవంబర్ 7 : పశుగ్రాసం తీసుకెళ్తున్న ట్రాక్టర్‌ను లారీ ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వనపర్తి జిల్లా పెబ్బేర్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన నానితో పాటు మరో ఇద్దరూ కలిసి మంగళవారం అడ్డాకుల మండలంలోని పొన్నకల్ నుంచి ట్రాక్టర్‌పై పశుగ్రాసం తీసుకొని స్వగ్రామానికి వెళ్తుండగా కాటవరం శివారులో ట్రాక్టర్‌ను వెనక వైపు నుంచి వస్తున్న లారీ ఢీ కొట్టింది. దీంతో ట్రాక్టర్ ముందు భాగంలో కూర్చున్న నాని కిందపడి కాలు విరిగినట్లు తెలిపారు.

## మోసం చేసి మున్సిపల్ చైరపర్సన్ అయ్యావ్

### మాజీ కౌన్సిలర్ పద్మాజా గోపాల్‌యాదవ్

మహబూబ్‌నగర్, నవంబర్ 7 : మమల్ని మోసం చేసిన నీవు ఎందుకు ఆత్మహత్య చేసుకుంటావని మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ రాధా అమర్‌ను మాజీ కౌన్సిలర్ పద్మాజా గోపాల్‌యాదవ్ ప్రశ్నించారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ కౌన్సిలర్ పద్మాజా గోపాల్‌యాదవ్ మాట్లాడారు. 2014 సంవత్సరంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మేము ఖర్చు పెట్టుకుని 14 మంది కాంగ్రెస్, 5 మంది బీజేపీ, 3 టీడీపీ కౌన్సిలర్లను తీసుకుని హైదరాబాద్‌లో అప్పటి కాంగ్రెస్ నేతలు డీకే అరుణ, మల్లురవి, ముత్యాల ప్రకాశ్, బుర్రిరాంరెడ్డి సమక్షంలో రెండున్నర సంవత్సరాలు మాత్రమే మీరు మరో రెండు సంవత్సర కాలం మేము అని ఒప్పందం చేసుకుని మోసం చేసిన ఘనత రాధా అమర్‌కు మాత్రమే దక్కుతుందన్నారు. మీరు అవినీతి అక్రమాలను బయటకు తీస్తే ఎంతో ఉంటుందని, ఎప్పుడు కూడా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అవిధంగా ఆలోచన చేయలేదన్నారు. ప్రజలకు మంచి చేయాలనే తపనతో నిరంతరం కృషి చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌పై అసత్య ఆరోపణలు చేస్తే సహించేదిలేదన్నారు.

అప్పటి కౌన్సిలర్స్ మహిమూద్ అలీ, లింగం యాదవ్, శరత్, ముక్కాల్‌లతదితరులతో బీఆర్ఎస్ పార్టీలోకి వచ్చావని, అప్పుడు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మా అన్న చెపుకుని, గిప్పుడు కేసులు పెడ్తాడు అని చెప్పం ఎంటని ప్రశ్నించారు. మీరు మహబూబ్‌నగర్‌లో చేసిన అభివృద్ధి ఎమిటో ఒక్క మారు చెప్పాలన్నారు. మీ బాగు కోసం తప్ప మీరు ఎలాంటి అభివృద్ధి చేయలేదని, మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చేసిన పుణ్యాంతోనే మీపై ఎప్పుడు కేసులు కాలేదన్నారు. అప్పుడు ఒబేదుల్లా కొత్వాల్‌ను తిట్టి ఇప్పుడు ఆపార్టీలోకి వెళ్తితే కాంగ్రెస్ పార్టీ ఎలా తీసుకున్నదో అర్థం కావడం లేదన్నారు. మరోసారి ఇలాంటి వ్యాఖ్యాలు చేయకూడదని తెలిపారు. కార్యక్రమంలోకౌన్సిలర్ జ్యోతి, మాజీ కౌన్సిలర్లు పద్మాశాంతన్నయాదవ్, బాలేశ్వరి, వేద, కేసీ.నర్సిములు, రియాసత్ తదితరులు ఉన్నారు.




ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

## పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పాలమూరు, నవంబర్ 7 : స్థానిక ప్రభుత్వ మోడల్ బేసిక్ పాఠశాలలో మంగళవారం 1973-74వ బ్యాచ్‌కు చెందిన పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రస్తుతం మనకున్న ఉనికిని తీర్చాలన్న సేవాభావముతో పాఠశాలలో 160 అడుగుల పొడవున పాఠశాల వరండకు గ్రిల్స్‌ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాసిద్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ వెంకటరెడ్డి, పూర్వ విద్యార్థులు సత్యనారాయణ, నర్సింహారావు, కలకొండ రమేశ్, కంది ప్రకాశ్, కందె శేఖర్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.